## నమోదు దరఖాస్తు

పేరు :

చిరునామా :

చరవాణి :

మెయిల్ ఐడి :

పత్రసమర్పణ అంశం :

వసతి అవసరం / అవసరం లేదు

సంతకం

<u>నమోదు రుసుము</u>

అధ్యాపకులకు : 500/-

పరిశోధక విద్యార్థులకు : 250/-

సూచన :పత్రసమర్పకులు తమ పత్రాన్ని ఎ4 సైజులో అనుఫాంట్ (పల్లవి మీడియం)లో టైప్ చేసి 20-02-2017 తేదిలోపు పత్ర సారంశాన్ని, 01-03-2017 తేది లోపు పూర్తి పత్రాన్ని క్రింది మెయిల్ ఐడికి పంపండి


Email ; satya1812@gmail.com

పంప వలసిన చిరునామ :

డా।। జె.వి. సత్యవాణి,

అసోసియేట్ ప్రొఫెసర్,

బాషా సాంకేతిక బోధన శాఖ,

ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం - 517426

చరవాణి : 9441134856.


## సదస్సు నిర్వహణ కమిటి

**మహా రాజపోషకులు**

**ఆచార్య ఇ. సత్యనారాయణ**

ఉపాధ్యక్షులు, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

**పోషకులు**

**ఆచార్య బి. తిరుపతి రావు**

కులసచివులు, ద్రావిడవిశ్వవిద్యాలయం, కుప్పం.

**అధ్యక్షులు, సంచాలకులు**

**డా।। జె.వి. సత్యవాణి**

అసోసియేట్ ప్రొఫెసర్

బాషా సాంకేతిక బోధన శాఖ,

**సభ్యులు**

**యన్. విశ్వప్రసాద్**

అతిథి అధ్యాపకులు, బాషా సాంకేతిక బోధనశాఖ

**డా।। జి. వేణుగోపాల్**

అతిథి అధ్యాపకులు, బాషా సాంకేతిక బోధనశాఖ.

# ద్రావిడ విశ్వవిద్యాలయం

**శ్రీనివాసవనం, కుప్పం - 517426.**

ज्ञान-विज्ञान विमुक्तये

## యు.జి.సి. జాతీయ సదస్సు

8 - 9 మార్చి, 2017

అంశం

సాంప్రదాయ వ్యాకరణ బోధనావశ్యకత

బోధనా పద్ధతులు

(Necessity of Teaching Traditional Grammar at various levels & Methods)

నిర్వహణ

బాషా సాంకేతిక బోధన శాఖ

**ద్రావిడ విశ్వవిద్యాలయం**

**శ్రీనివాసవనం, కుప్పం - 517426.**

ద్రావిడ బాషా సంస్కృతుల పరిశోధన, పరిరక్షణలే లక్ష్యంగా ద్రావిడ విశ్వవిద్యాలయం అవతరించింది. మూడు రాష్ట్రాల కూడలియైన కుప్పం. శ్రీనివాసవనంలో 1091 ఎకరాల విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ, 1997 చట్టం ప్రకారం స్థాపితమైంది. కుప్పం త్రిభాష సంగమస్థలి కావడం వల్ల తులనాత్మక పరిశోధనకు మిక్కిలి అనువైన ప్రదేశంగా అలరారుతోంది. ద్రావిడ విశ్వవిద్యాలయం బోధన, పరిశోధన, ప్రచురణలతో ద్రావిడ సంస్కృతీ పరిరక్షణ పథంలో నడుస్తోంది. సముద్రమట్టానికి కొన్ని వందల అడుగుల ఎత్తులో ఉన్నందువల్ల ఇక్కడి వాతావరణం చల్లగాను, అహ్లాదకరంగాను, ప్రశాంతంగాను ఉంటుంది. కుప్పం, చెన్నై - బెంగళూరు రైలు మార్గంలో ఉన్నందున బెంగళూరు నుండి చెన్నై నుండి విరివిగా రైలు, బస్సు సౌకర్యం ఉంది. అంతేకాకుండా తిరుపతి నుండి రైలు, బస్సు సౌకర్యం కూడా ఉంది రైల్వేస్టేషన్ నుండి విశ్వవిద్యాలయం 8 కి.మీ దూరంలో ఉంది.

బాషా సాంకేతిక బోధన శాఖ (తెలుగు) దాక్షిణాత్య బాషా సంస్కృతులకు నిలయంగా బోధన, పరిశోధన, అనువాదాలే ప్రధాన లక్ష్యాలుగా కొనసాగుతున్న ద్రావిడ విశ్వవిద్యాలయంలో బాషా సాంకేతిక బోధన శాఖ 2008 సం॥లో ఏర్పాటైంది. తెలుగు పండిత శిక్షణ ఛాత్రోపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దడమే ఈ శాఖ కర్తవ్యంగా కొనసాగుతోంది. మరే విశ్వవిద్యాలయం స్వీకరించని ఈ బాధ్యతను స్వీకరించి ఎంతో ఉన్నత ఆశయాలతో ముందడుగేస్తున్న ఈ శాఖ గత నాలుగు ఏళ్ళుగా " తెలుగు మాల " పేరిట ఛాత్రోపాధ్యాయుల సృజనకు ఒక రూపాన్నిచ్చి సంచికలుగా వెల్వరిస్తోంది.

**సాంప్రదాయ వ్యాకరణబోధనావశ్యకత-బోధనా పద్ధతులు :**

భారతీయ బాషలలో సాధారణంగా గ్రాంథిక, వ్యావహారిక బాషల మధ్యగల భేదం బాగా అగుపిస్తుంది. తెలుగులో ఈ భేదం కొట్టొచ్చినట్లు కనపడుతుంది. ఇటీవల కథానిక, నవల, జీవిత చరిత్రలు, యాత్రా చరిత్రలు పాఠ్యపుస్తకాల్లో గద్యంలోను, ప్రాచీన ఆధునిక పద్యగేయ రచనలు పద్యంలోను చోటు చేసుకుంటున్నాయి. ఈ రకం పాఠ్యపుస్తక ప్రణాళిక గత శతాబ్ది నుంచి ప్రారంభమైంది. విద్యార్థికి ఆయా బాషా సాహిత్యాలపై మంచి అవగాహన ఏర్పడ డానికి వ్యాకరణంతో పరిచయం పట్టు కూడా తప్పనిసరి.

వ్యాకరణం కూడా బాషకు తగినట్టుగా సాంప్రదాయక, ఆధునిక రూపాలను సంతరించుకుంది. కొంతమంది ఇలా రెండు రకాల వ్యాకరణం విద్యార్థులకు కాస్త సందిగ్ధాన్ని కల్గించవచ్చు, కనుక రెండు కాకుండా బాషా నిర్మితి నేర్పించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. బాషా నిర్మితిని అనుసరించినా సాంప్రదాయ వ్యాకరణం తప్పని సరి అవుతుంది. దాన్ని సరళీకృతం చేసి చెప్పాల్సివస్తుంది.

సదస్సు లక్ష్యం :

ప్రాథమిక స్థాయిలో బాషావిభాగాల పరిచయంతో వ్యాకరణబోధన ప్రారంభమవుతుంది. మాధ్యమిక స్థాయి నుంచి సంధి, సమాసాలు, ఛందస్సు, అలంకారాలు వంటివి నేర్పిస్తాం. ఇంటర్ లెవెల్ లోను, స్నాతక స్నాతకోత్తర, పరిశోధక స్థాయిల్లో వ్యాకరణం పై అవగాహన మరింతగా పెంపొందించాల్సిన అవసరం ఎంతైన ఉంది. ముఖ్యంగా ఇప్పటి విద్యార్థుల్లో శబ్దదోషాలు, వాక్యదోషాలు ఎక్కువగా కనిపించడానికి గల కారణాలు ఏమిటి? వాటి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి? మరి వ్యాకరణబోధనలో మార్పులు అవసరమా ? ఎలాంటి పద్ధతుల్ని పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయి అన్న విషయాల్ని పరిశీలించటమే

ఈ సదస్సు లక్ష్యం.

**పరిశోధకాంశాలు :**

1. ప్రాథమిక మాధ్యమిక స్థాయి వ్యాకరణం (1-8 తరగతులు)
2. ఉన్నతస్థాయి, ఇంటర్ లెవల్ వ్యాకరణం (9-12 తరగతులు)
3. స్నాతక, స్నాతకోత్తర స్థాయి (డిగ్రీ, పి.జి)
4. పరిశోధనలు వ్యాకరణంలో

మొదటి రెండు అంశాల తర్వాత, మళ్ళీ మూడు నాలుగు అంశాల మీద విడివిడిగా చర్చాకార్యక్రమం ఉటుంది.

సంక్షిప్త పత్రం : 20-02-2017

పూర్తి పత్రం : 01-03-2017

సదస్సు : 8 & 9 మార్చి 2017

సంప్రదింపు : 9441134856 nttgm2017

ఈ జాతీయ సదస్సులో ఎంపికైన పత్రాలను ISBN నెంబరుతో ప్రచురిస్తాము. ఇది ఆహ్వానంగా భావించగలరు.